తెలుగు దినపత్రిక

సూర్యోదయ వార్త

ప్రతి అక్షరం ప్రజల కోసం...

తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి: 2 | సంచిక : 50 | ఆదివారం15.11. 2026 | పేజీలు :4 | వెల: 2



వాగ్దానం నెరవేర్చాం


- గిగ్ వర్కర్లు దేశాభివృద్ధిలో భాగస్వాములు
- వారు బానిసలనేది బీజేపీ భావజాలం
- భాగస్వాములనేది కాంగ్రెస్ భావజాలం
- గిగ్ వర్కర్ల సామాజిక భద్రత- సంక్షేమ పథకం ప్రారంభోత్సవంలో రాహుల్ గాంధీ

గిగ్ వర్కర్లకు తాము ఇచ్చిన హామీని, వాగ్దానాన్ని నెరవేర్చామని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్‌లోని జయభేరి గ్రౌండ్స్‌లో నిర్వహించిన గిగ్ వర్కర్స్ సభలో సీఎం, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి వివేక్‌తో కలిసి 'గిగ్ వర్కర్ల సామాజిక భద్రత-సంక్షేమ పథకాన్ని' ప్రారంభించారు. ప్రస్తుత శతాబ్దం డేటా శతాబ్దమని, గూగుల్, ఫేస్‌బుక్, వాట్సాప్, ఉబర్ వంటి సంస్థలన్నీ డేటా ఆధారం గానే నడుస్తున్నాయని తెలిపారు. అయితే కష్టపడే గిగ్ వర్కర్లకు మాత్రం ఇప్పటివరకు తమ సొంత పని డేటాపై హక్కు లేకుండా పోయిందని, తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టం ద్వారా వారు ఎన్ని డెలివరీలు చేశారు, ఎంత సమయం పట్టింది, ప్రతి రైడ్‌కు ఎంత డబ్బు వస్తోంది అనే పూర్తి సమాచారం నేరుగా వారి మొబైల్ ఫోన్‌లోనే అందుబాటులో ఉంటుందని వివరించారు.

వివరాలు 2వ పేజీలో

ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రపంచమంతా

ఏకం కావాలి!



- ప్రజల ఆకాంక్షల సాధనకు కలిసికట్టుగా పోరాడాలి
- రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది
- ప్రజాస్వామ్యం, నియంతృత్వం మధ్య పోరాటం సాగుతోంది
- సామాన్యుల కోసం ప్రభుత్వాలు పనిచేయాలి
- పేదలు, మహిళలు, రైతుల హక్కులను పరిరక్షించాలి
- భారత్ సమ్మిట్‌కు 70 దేశాల నుంచి ప్రతినిధులకు ఆహ్వానం
- సదస్సు ముగింపు సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు



హైదరాబాద్ సూర్యోదయ వార్త

ప్రజల కలలు, ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యవాదులంతా ఏకమై పోరాడాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాజ్యాంగబద్ధ పాలన, ప్రజాస్వామ్య విలువలు, పౌరుల ప్రాథమిక హక్కుల పరిరక్షణ కోసం కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలోని అనేక దేశాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి ఆకాంక్షలు దాదాపు ఒకే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు. హైదరాబాద్ హెచ్‌ఐసీసీలో రెండు రోజులపాటు నిర్వహించిన భారత్ సమ్మిట్-2026 ముగింపు సమావేశంలో 'ప్రపంచ న్యాయ సాధన' అంశంపై సీఎం ప్రసంగించారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించేందుకు అంతర్జాతీయ స్థాయిలో ప్రజాస్వామ్య శక్తుల మధ్య ఐక్యత అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ప్రపంచంలో ప్రజాస్వామ్య పరిరక్షణను కోరుకునే శక్తులు, నియంతృత్వ ధోరణులను ప్రోత్సహించే శక్తుల మధ్య సంఘర్షణ కొనసాగుతోందని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఒకవైపు రాజ్యాంగం, చట్టబద్ధ పాలన, ప్రతి పౌరుడి ఓటుహక్కు కోసం పోరాడుతుంటే,

మిగతా 2 లో

దేశానికే ఆదర్శం

తెలంగాణ గ్రేహౌండ్స్

- నక్సలిజం, ఉగ్రవాద నియంత్రణలో కీలక పాత్ర
- గ్రేహౌండ్స్ లో షూటింగ్ హౌస్ ప్రారంభం
- ఆల్ ఇండియా పోలీస్ కమాండో పోటీల్లో ప్రథమ స్థానం సాధించాలి
- డీజీపీ ఆనంద్



తెలంగాణలో పెట్టుబడులకు రెడ్ కార్పెట్!

రాష్ట్రంలో విధానపరమైన గందరగోళానికి తావులేదు

భూములు, అనుమతులు, వసతులు కల్పిస్తాం

- హైదరాబాద్‌లో ఎలీ లిల్లీ సంస్థ బిలియన్ డాలర్ల పెట్టుబడి
- మూసీ ప్రక్షాళనతోనే నల్గొండ ప్రజల ఆరోగ్యానికి రక్షణ
- పీహెచ్ఎఫ్ఐ శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి

2

డిజిటల్ అరెస్ట్ పేరుతో

రిటైర్డ్ అధికారికి టోకరా

- సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు బాధితుడి ఫిర్యాదు



2



యాదాద్రీశుని సన్నిధిలో కార్తీకోత్సవ వైభవం!

- ఈ నెల 20 నుంచి 22 వరకు మూడు రోజులపాటు వేడుకలు
- కోటి పుష్పార్చనతో ఉత్సవాలకు శ్రీకారం
- ఆధ్యాత్మిక ప్రవచనాలు, భక్తి సంగీత విభావరులు

నీళ్ల కోసం నిలదీస్తారా.. లేక తలవంచి తిరిగొస్తారా?

- 968 టీఎంసీల గోదావరి జలాల హక్కులపై ప్రధాని మోదీని నిలదీయాలి
- సమ్మక్క-సారక్క ప్రాజెక్టుకు వెంటనే కేంద్ర అనుమతులు సాధించాలి
- గోదావరి-కావేరి అనుసంధానం ఇచ్చంపల్లి నుంచే చేపట్టాలి
- రాష్ట్ర ప్రయోజనాలను విస్మరిస్తే మరో ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరిక





తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జిగా బీఎం సందీప్

ఉత్తర్వులు జారీ చేసిన కేసీ వేణుగోపాల్

నిజమైన ఫాసిస్ట్ పార్టీ

కాంగ్రెస్సే

- ఎమర్జెన్సీ చీకటి రోజులను దేశం ఇంకా మరచిపోలేదు
- వంద ఎన్నికల్లో ఓటమితో 'డిఫీట్ సెంచరీ' చేసిన రాహుల్
- హైదరాబాద్లో జరిగింది పక్కా భారత వ్యతిరేక సమ్మిట్
- కేంద్ర శాఖ మంత్రి కిషన్ రెడ్డి

3





చిన్నారుల భద్రతే ప్రాధాన్యం!

- ప్రతి చిన్నారి రక్షణ సమాజ సమష్టి బాధ్యత
- బాల్య వివాహాల నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ
- ఆరు జిల్లాల్లో ప్రత్యేక దత్తత కేంద్రాల ప్రారంభం
- నాలుగు జిల్లాల బస్టాండ్లలో చైల్డ్ హెల్ప్ డెస్క్‌లు
- బాలల సంక్షేమానికి మరిన్ని చర్యలు చేపడతాం
- బాలల దినోత్సవ వేడుకల్లో మంత్రి సీతక్క

3

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు గృహ నిర్బంధం

హైదరాబాద్ సూర్యోదయ వార్త

హైదరాబాద్: నగరంలో రాహుల్‌గాంధీ పర్యటన నేపథ్యంలో నేతల గృహ నిర్బంధాలు కొనసాగుతున్నాయి. రాహుల్ పర్యటనను అడ్డుకుంటామని బీజేవైఎం ప్రకటించింది. ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా రాష్ట్రానికి రాహుల్ వస్తున్నారని విమర్శించింది. ఈ నేపథ్యంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావును పోలీసులు గృహనిర్బంధం చేశారు. తార్నాకలోని ఆయన నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. కాంగ్రెస్ నిర్వహిస్తోన్న భారత్ సమిట్ దేశ ప్రతిష్ఠను దెబ్బతీసే కార్యక్రమమని ఈ సందర్భంగా రాంచంద



ర్‌రావు విమర్శించారు. రాహుల్‌గాంధీ పర్యటనకు వ్యతిరేకంగా శాంతియుత నిరసనలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో.. తనను, రాష్ట్రవ్యాప్తంగా భాజపా కార్యకర్తలను పోలీసులు హౌస్ అరెస్టు చేయడాన్ని ఆయన ఖండించారు.

కాంగ్రెస్ 'అభయహస్తం' హామీలన్నీ ఏమయ్యాయి?..

రాహుల్ గాంధీకి కేటీఆర్ సూటి ప్రశ్నలు!

హైదరాబాద్ సూర్యోదయ వార్త

కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో 'అభయహస్తం'పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణకు వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకుని పలు ప్రశ్నలు సంధించారు. రాష్ట్ర ఖజానా ఖర్చుతో హైదరాబాద్‌లో పర్యటిస్తున్న రాహుల్ గాంధీ.. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారెంటీల అమలుపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు, ప్రస్తుతం అమలవుతున్న పథకాలకు పొంతన లేదని ఆరోపించారు. ఈ మేరకు కేటీఆర్ ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. బీసీ డిక్లరేషన్‌లో భాగంగా వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని కేటీఆర్ గుర్తుచేశారు. కానీ మూడేళ్లలో రూ.5 వేల కోట్ల లోపే కేటాయించారని ఆరోపించారు. విద్య, ఉద్యోగాలు, ప్రభుత్వ కాంట్రాక్టుల్లో బీసీలకు 42 శాతం వాటా కల్పిస్తామని చెప్పి.. ఇప్పటివరకు ఒక్క శాతం కూడా అమలు చేయలేదని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో భాగంగా పేద



ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ.12 లక్షల ఆర్థిక సాయం అందించే 'అంబేడ్కర్ అభయహస్తం' పథకాన్ని ప్రకటించారని కేటీఆర్ పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ఎస్సీ, ఎస్టీలకు 31 శాతం వాటా కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఈ రెండు హామీల అమలులోనూ ఇప్పటివరకు ఎలాంటి పురోగతి లేదని ఆరోపించారు.యూత్ డిక్లరేషన్‌లో భాగంగా 365 రోజుల్లో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రకటించిందని కేటీఆర్ తెలిపారు.

బాలలే నేటి భావి భారత నిర్మాతలు..

- వారి చిరునవ్వుల్లోనే దేశ భవిష్యత్తు!
- గుమ్మడిదొడ్డిలో ఘనంగా జాతీయ బాలల దినోత్సవం
- బాలల గ్రామసభ నిర్వహణ..



వాజేడు, నవంబర్ 14 (సూర్యోదయ వార్త):

ములుగు జిల్లా వాజేడు మండలం గుమ్మడిదొడ్డి గ్రామపంచాయతీలో శనివారం జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం గ్రామ సర్పంచ్ బోదెబోయిన భరత్ కుమార్ అధ్యక్షతన బాలల గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బోదెబోయిన భరత్ కుమార్ మాట్లాడుతూ.. బాలలే భావి భారత నిర్మాతలని, వారి చిరునవ్వుల్లోనే దేశ భవిష్యత్తు దాగి ఉందని అన్నారు. పిల్లలే దేశానికి నిజమైన సంపద అని నమ్మిన భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ బాలల అభ్యున్నతి, విద్య, విజ్ఞానం, సమానత్వానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు. ఆయన జన్మదినమైన నవంబర్ 14ను జాతీయ బాలల దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమన్నారు.ప్రతి చిన్నారి కలలకు రెక్కలు తొడిగేలా నాణ్యమైన విద్యను అందించి, సమాజంలో సమాన అవకాశాలు కల్పించినప్పుడే బలమైన, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించగలమని పేర్కొన్నారు. బాలల హక్కులను కాపాడుతూ వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని పిలుపునిచ్చారు.జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులందరికీ సర్పంచ్ బోదెబోయిన భరత్ కుమార్, ఉపసర్పంచ్ బండారి రాజశ్రీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, సీఎస్ఎం జయసుధ, చిన్నారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

విద్యార్థులే ఉపాధ్యాయుడైన వేళ..!

- మరి కాల కొత్తూరు ఎంపీపీ ఎస్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం..
- పిల్లలకు బహుమతులు ప్రధానం చేసిన ప్రధానోపాధ్యాయుడు. కాపుల విజయ్..



వెంకటాపురం. నూగూరు. నవంబర్ . 14 (సూర్యోదయ వార్త. ప్రతినిధి)



ములుగు జిల్లా, వెంకటాపురం మండలం, ఎంపీపీ ఎస్ మరికాల కొత్తూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను నవంబర్ 14న ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బాలల దినోత్సవంతో పాటు విద్యార్థులే పాలకులుగా మారి పాఠశాల బాధ్యతలను నిర్వహించే స్వయం పాలన దినోత్సవాన్ని కూడా ఉత్సాహభరితంగా జరిపారువిద్యార్థులు వివిధ పాత్రలు పోషిస్తూ తమ ప్రతిభను చాటుకున్నారు. ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పోటీలు, బహుమతుల ప్రదానంతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు కాపుల విజయ్ మాట్లాడుతూ.. బాల్యం అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతో మధురమైన దశ అని, పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిలో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే ఇటువంటి కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు.పిల్లల ముఖాల్లో చిరునవ్వులు, వారి కళ్లలో ఆనందం, కార్యక్రమాల్లో వారి ఉత్సాహం అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు..

చెరుకూరు వద్ద రోడ్డు ప్రమాదం..

ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన కారు. పలువురికి గాయాలు..



వాజేడు. ములుగు జిల్లా. నవంబర్ 14- (సూర్యోదయ వార్త)

ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని చెరుకూరు వద్ద జాతీయ రహదారి 163 పై శనివారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రహదారిపై ఆగి ఉన్న లారీని వేగంగా వచ్చిన కారు వెనుక నుంచి ఢీ కొట్టింది . ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న పలువురు. గాయపడినట్లు సమాచారం ఛతిసుస్గడ్ రాష్ట్రం రిజిస్ట్రేషన్ నెంబర్ కలిగిన ఈ కారు లారీని ఢీకొట్టడంతో ముందు భాగం పూర్తిగా ధ్వంసం అయింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

వినూత్నంగా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించిన సరస్వతి విద్యానికేతన్ యాజమాన్యం

జంతు వేషధారణలు, బ్లైస్సింగ్ ట్రీలు, ఆటపాటలతో శ్రీ సరస్వతి విద్యానికేతన్‌లో బాలల దినోత్సవ వేడుకలు





చర్ల.2026నవంబర్ 14.సూర్యోదయవార్త న్యూస్ :

తేగడ గ్రామంలోని శ్రీ సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఎంతో ఉత్సాహంగా,వినూత్నంగా నిర్వహించారు.పిల్లల ఆనందమే ప్రధాన లక్ష్యంగా నిర్వహించిన ఈ వేడుకల్లో జంతు వేషధారణలు, బ్లైస్సింగ్ ట్రీలు, బహుమతులు వివిధ వినోదభరితమైన ఆటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వివిధ జంతువుల వేషధారణలతో సందడి చేశారు.చిన్నారుల వేషధారణలు,ఉత్సాహం అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది 'ఆశీర్వాద వృక్షాలు' కార్యక్రమం.ప్రతి తరగతికి తరగతి ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఒక చెట్టును ఏర్పాటు చేశారు. ఆ చెట్లను అందంగా అలంకరించి,ఆశీర్వాద వృక్షాలుగా తీర్చిదిద్దారు. ప్రతి ఉపాధ్యాయురాలు తమ తరగతి విద్యార్థులకు వ్యక్తిగతంగా ఆశీస్సులు అందిస్తూ,వారిలో ఉన్న మంచి లక్షణాలను ప్రశంసిస్తూ,భవిష్యత్తులో ఇంకా మెరుగుపడాల్సిన విషయాలను ప్రేమతో తెలియజేశారు. విద్యార్థులకు ప్రత్యేకంగా రూపొందించిన ప్రోత్సాహక సందేశాలతో కూడిన కార్డులు,బహుమతులు అందించారు.ప్రతి చిన్నారిలోనూ ఒక ప్రత్యేకత ఉందని,గుర్తించి అభివృద్ధి చేసుకోవాలని ఈ కార్యక్రమం ద్వారా తెలియజేశారు.అనంతరం విద్యార్థుల కోసం వివిధ వినోదభరితమైన ఆటలు నిర్వహించారు. పిల్లలు ఎంతో ఉత్సాహంగా ఆటల్లో పాల్గొంటూ, ఆటపాటలతో రోజంతా ఆనందంగా గడిపారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని బాలల దినోత్సవంగా ఎందుకు జరుపుకుంటామో విద్యార్థులకు వివరించారు. నెహ్రూకు పిల్లలంటే ఎంతో ప్రేమని,దేశ భవిష్యత్తు చిన్నారుల చేతుల్లోనే ఉందని ఆయన విశ్వసించేవారని తెలియజేశారు.పిల్లల హక్కులు,ఆనందం,విద్య, సమగ్ర వికాసం ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు అరుణ, రాజేశ్వరి, వ్యూజ, శ్రీదేవి, ప్రమీల,రమేష్ సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు.పాఠశాల డైరెక్టర్ లిఖిత కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను అభినందించారు. పిల్లలకు కేవలం విద్యను అందించడమే కాకుండా, వారి వ్యక్తిత్వాన్ని గుర్తించి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, ప్రేమతో ప్రోత్సహించడమే నిజమైన విద్య అనే సందేశంతో ఈ బాలల దినోత్సవ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ముగిశాయి.



చిన్నారుల భవిష్యత్తు జ్వాలా ట్రస్ట్ అండ...

- నిరుపేద చిన్నారుల ముఖాల్లో చిరునవ్వులు నింపిన జ్వాలా చారిటబుల్ ట్రస్ట్!
- స్వర్గీయుల జ్ఞాపకార్థం 30 మంది చిన్నారులకు స్కూల్ బ్యాగులు, విద్యా సామగ్రి పంపిణీ.





మంగపేట. ములుగు జిల్లా. నవంబర్. 14 (సూర్యోదయ వార్త. ప్రతినిధి)

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగు జిల్లా మంగపేట మండలంలోని నీలాద్రిపేట సమీపంలో ఉన్న ప్రాజెక్ట్ నగర్‌లో శనివారం జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఢ యూత్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ గ్రామంలో నివసిస్తున్న 30 మంది చిన్నారులకు స్కూల్ బ్యాగులు, విద్యా సామగ్రి, స్వీట్లు, బిస్కెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సుమారు రూ.5,000 ఖర్చు చేశారు.జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి బండపల్లి రవి గౌడ్. తల్లిదండ్రులు వారి అన్నయ్య కుమారుడు ఉదయ్ స్వర్గస్థులైన నేపథ్యంలో వారి పవిత్ర జ్ఞాపకార్థం ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం.అలాగే ఈ కార్యక్రమంలో భాగంగా భారత తొలి ప్రధానమంత్రి, బాలల ప్రియతమ నాయకుడు స్వర్గీయ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చిన్నారుల పట్ల నెహ్రూ కు ఉన్న ప్రేమాభిమానాలను స్మరించుకుంటూ బాలల దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి బండపల్లి రవి గౌడ్ మాట్లాడుతూ, మన మధ్య లేకపోయినా మన ఆత్మీయుల జ్ఞాపకాలు ఎప్పటికీ మనతోనే ఉంటాయని, వారి జ్ఞాపకార్థం పేద చిన్నారులకు విద్యా సామగ్రి అందించడం ఎంతో సంతృప్తినిచ్చిందని తెలిపారు. ప్రతి చిన్నారికి విద్య అందినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.అనంతరం ట్రస్ట్ ఉపాధ్యక్షులు గంగుల చంటి మాట్లాడుతూ, చిన్నారులే రేపటి సమాజానికి భవిష్యత్తు అని, వారి చదువుకు చేయూతనివ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పేద పిల్లలకు అండగా నిలవడం ఎంతో ఆనందకరమైన విషయమని తెలిపారు.ట్రస్ట్ గౌరవ సలహాదారులు కోలగట్ల నరేష్ రెడ్డి మాట్లాడుతూ, బాలల దినోత్సవం సందర్భంగా పేద చిన్నారులకు సహాయం అందించడం అభినందనీయమని, ప్రతి ఒక్కరూ తమకు చేతనైనంత సహాయం అందిస్తూ చిన్నారుల భవిష్యత్తుకు బాటలు వేయాలని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తినివ్వాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు:ట్రస్ట్ చైర్మన్: కోడెల నరేష్.ప్రధాన కార్యదర్శి: బండపల్లి రవి గౌడ్.ఉపాధ్యక్షులు: గంగుల చంటి.కార్యదర్శులు: గోలి నరేష్ , నిమ్మల నరేష్ ప్రచార కార్యదర్శులు: గగ్గూరి మహేష్ , మొహమ్మద్ ఖాజా.కోశాధికారి: ముప్పారపు రాజు సోషల్ మీడియా ప్రతినిధులు: తిప్పని శ్రావణ్ , చిప్ప లోహిత్ గరవ సలహాదారులు: కోలగట్ల నరేష్ రెడ్డి , చాద మల్లయ్య లిక్కి రమేష్.గౌరవ సభ్యులు: గోలి విద్యాసాగర్ ఈ సందర్భంగా జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఢ యూత్ ప్రతినిధులు మాట్లాడుతూ, సమాజంలో అవసరంలో ఉన్నవారికి ముఖ్యంగా పేద విద్యార్థులకు తమ వంతు సహాయం అందిస్తూ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.మానవ సేవే మాధవ సేవ -- ప్రతి చిన్నారి ముఖంలో చిరునవ్వే మా లక్ష్యం అనే ఆశయంతో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఢ యూత్ తన సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తుందని పేర్కొన్నారు...

బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలి..

- పిల్లలకు స్నేహపూర్వక గ్రామాల నిర్మాణమే గ్రామ బాలల సభల ప్రధాన లక్ష్యం..
- ములుగు జిల్లా సంక్షేమ అధికారి ఇపి ప్రేమలత.



ఏటూరునాగారం. నవంబర్. 14 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని పంచాయతీరాజ్ ఢ గ్రామాభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన గ్రామ సభల్లో భాగంగా జిల్లా బాలల పరి విభాగము, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నబోయినపల్లి మరియు శివపురం గ్రామ పంచాయతీలలో నిర్వహించిన గ్రామ బాలల సభలకు జిల్లా సంక్షేమ అధికారి ఇపి . ప్రేమలత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని, పిల్లలకు స్నేహపూర్వకమైన గ్రామాలను నిర్మించడమే ఈ గ్రామ బాలల సభల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. బాలల సంరక్షణ, పోషణ, విద్య, ఆరోగ్యం మరియు వారి హక్కుల పరిరక్షణకు గ్రామస్థాయి నుంచే సమిష్టి కృషి అవసరమని తెలిపారు. బాలలకు ఎలాంటి వివక్ష, హింస, వేధింపులు లేని సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.చిన్నబోయినపల్లి గ్రామ సర్పంచ్ నాగార్జున మాట్లాడుతూ, బాలల సమగ్ర అభివృద్ధికి అవసరమైన అన్ని సదుపాయాలను గ్రామంలో కల్పిస్తూ, వారు ఉన్నతంగా ఎదిగేందుకు అనుకూలమైన వాతావరణాన్ని నిర్మించేందుకు కృషి చేస్తామని తెలిపారు..శివపురం గ్రామ సర్పంచ్.జబ్బ సరోజన మాట్లాడుతూ, బాలల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలంటే వారి విద్య, ఆరోగ్యం, భద్రత మరియు అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, బాలలు అన్ని రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదిగేలా గ్రామస్థులందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.అనంతరం గత సంవత్సరం నుండి ఒక్క బాల్య వివాహం కూడా నమోదు కాని కారణంగా శివపురం గ్రామ పంచాయతీని "బాల్య వివాహ రహిత గ్రామంగా" తీర్మానించి ప్రకటించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎన్. హరికృష్ణ మాట్లాడుతూ, చిన్నారులు సురక్షిత స్పర్శ (సేఫ్ టచ్), అసురక్షిత స్పర్శ (ఉంసేఫ్ టచ్) మధ్య తేడాలను తెలుసుకొని అప్రమత్తంగా ఉండాలని, తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఏదైనా ఆపద, వేధింపులు లేదా బాలల హక్కుల ఉల్లంఘన జరిగినప్పుడు భయపడకుండా వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నంబర్ 1098కు ఫోన్ చేసి సహాయం పొందాలని తెలిపారు.ఈ గ్రామ బాలల సభలకు రెండు గ్రామ పంచాయతీల కార్యదర్శులు అధ్యక్షత వహించారు. అనంతరం చిన్నబోయినపల్లి బాలుర ఆశ్రమ పాఠశాల గోగుపల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన జాతీయ బాలల దినోత్సవ వేడుకల్లో జిల్లా సంక్షేమ అధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, ప్రసంగాలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిన్నారుల ప్రతిభను అధికారులు అభినందించారు.ఈ కార్యక్రమాల్లో రెండు గ్రామ పంచాయతీల పాలకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల ఏకగ్రీవ ఎన్నిక..

పార్టీ బలోపేతమే లక్ష్యంగా నూతన కమిటీల ఏర్పాటు..

నాయకుల్లో నూతనోత్సాహం...





ఏటూరునాగారం, నవంబర్ 14:(సూర్యోదయ వార్త.)

దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, ములుగు జిల్లా డీసీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్., ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవులపల్లి విజయ్ కుమార్ అధ్యక్షతన మండలంలోని శంకరాజుపల్లి, ముళ్లకట్ట, రాంపూర్ (అగ్రహార్) గ్రామాల్లో శనివారం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా శంకరాజుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా జాడి సత్యనారాయణ, రాంపూర్ (అగ్రహార్) గ్రామ అధ్యక్షులుగా సొనప కిరణ్, ముళ్లకట్ట గ్రామ అధ్యక్షులుగా గడిగ అరుణాచలం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు..గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడం, ప్రజా సమస్యల పరిష్కారంలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయడం లక్ష్యంగా నూతన గ్రామ కమిటీలను ఏర్పాటు చేశారు..ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ అధ్యక్షులకు నాయకులు అభినందనలు తెలియజేస్తూ, పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. గ్రామస్థాయిలో కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీకి మరింత ప్రజాదరణ తీసుకురావాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు, చైర్మన్లు, డైరెక్టర్లు, సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

ములుగు జిల్లాలో ఆటో డ్రైవర్ ఆత్మహత్య..

వెంకటాపురం. నూగూరు. నవంబర్ 14- (సూర్యోదయ వార్త.)



– ములుగు జిల్లా వెంకటాపురం మండలం వీరభద్రవరం పంచాయతీ పరిధిలోని సుందరయ్య కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ బట్ట నాగేంద్రబాబు. (28) శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందాడు. ఇంటి వద్ద ఉన్న పాకలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న నాగేంద్రబాబుకు భార్య ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ ఘటనపై వెంకటాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆత్మహత్యకు గల కారణాలు పోలీస్ దర్యాప్తులో తెలియాల్సి ఉంది..

పెద్దకర్మకు 50 కేజీల బియ్యం అందజేత...

కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బుట్టాయిగూడెం సర్పంచ్ జాడి రాంబాబు..



కన్నాయిగూడెం. ములుగు జిల్లా. నవంబర్ 14 (సూర్యోదయ వార్త)

మంత్రి సీతక్క జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు మండల అధ్యక్షుడు జాడి రాంబాబు (బుట్టాయిగూడెం సర్పంచ్) ఆధ్వర్యంలో పెద్దకర్మకు హాజరైన కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ నాయకులు బుట్టాయిగూడెం గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్ సునార్కని బక్కక్క – సత్యం తండ్రి సునార్కని పోశయ్య ఇటీవల అనారోగ్యం కారణంతో మృతి చెందగా శనివారం పెద్దకర్మకు హాజరై వారి కుటుంబానికి అండగా ఉండి 50 కేజీల బియ్యం అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సునార్కని పోశయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షులు తాటి రాజబాబు, బుట్టాయిగూడెం గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్స్ సునార్కని ఆనందరావు, కుమ్మరి కుమార్, యూత్ గ్రామ కమిటీ అధ్యక్షులు జనగం వసంతరావు, మండల యూత్ నాయకులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు..

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం..

అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న మంగపేట మండలం..

మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు.

మంగపేట. ములుగు జిల్లా. నవంబర్ 14 (సూర్యోదయ వార్త)



తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ముందుచూపు,ప్రత్యేక చొరవతో ములుగు జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని దీనిలో భాగంగానేమంగపేట మండల కేంద్రంలోని ఎస్టి ఎస్డిఎఫ్ నిధుల ద్వారా అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.6 కోట్ల 80 లక్షల రూపాయలు ఎస్టీ సబ్ప్లాన్ ద్వారా మంజూరు కావడంతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.ఇందులో భాగంగా నర్సాపూర్ బోర్ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు పార్టీ నాయకులతో కలిసి నారికేళం కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గ్రామాల్లో అంతర్గత సీసీ రోడ్లు,డ్రైనేజీ వంటి మౌలిక వసతుల కొరత లేకుండా చేయాలన్నదే మంత్రి సీతక్క లక్ష్యమని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందనే దృఢ సంకల్పంతో మంగపేట మండలానికి అన్ని శాఖల ద్వారా అధిక మొత్తంలో నిధులు కేటాయిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు.మంగపేట మండల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ద చూపుతూ,ప్రజల అవసరాలను గుర్తించి నిధులు మంజూరు చేస్తున్న మంత్రి . డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క కి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అయ్యోరి యానయ్య,సీనియర్ నాయకులు పందిరి మోహన్,ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మూగల చంటి,జిల్లా యువజన కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు కబ్బాక లక్ష్మణ్,మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బిలుపాటి నరేశ్,మండల సోషల్ మీడియా ఇంచార్జీ భూక్యా కుమార్,గ్రామ కమిటీ మహిళా అధ్యక్షురాలు గుమ్మడాల వెంకట రమణ,యువజన కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు జోగా రామచంద్రం,బండపెల్లి నర్సయ్య,కొప్పాక శేషు,పూణెం నాగేష్,సోయం హరిబాబు,కబ్బాక రాజు,చింత పద్మ,పూణెం ప్రశాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు..

ఘనంగా బాలల దినోత్సవం..

జాడి మౌనిక ఆధ్వర్యంలోఅంగన్వాడీ పిల్లలకు పలకలు పంపిణీ.

ఏటూరు నాగారం. నవంబర్ . 14 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా, ఏటూరునాగారం మండలం, శంకరాజుపల్లి గ్రామం:బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని శంకరాజుపల్లి గ్రామ యువ నాయకురాలు జాడి మౌనిక ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు పలకల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారుల విద్యాభివృద్ధిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టి, అంగన్వాడీ పిల్లలకు పలకలను అందజేశారు.ఈ సందర్భంగా యువ నాయకురాలు జాడి మౌనిక మాట్లాడుతూ.. బాలల దినోత్సవం అనేది ప్రతి చిన్నారి భవిష్యత్తును గుర్తుచేసే గొప్ప రోజు అని అన్నారు. పిల్లలే దేశ భవిష్యత్తుకు పునాదులని, చిన్నతనం నుంచే విద్యపై ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో చదువుకొని, ఉన్నత



లక్ష్యాలను ఏర్పరచుకొని, బాగా చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన పిల్లలకు విద్య విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. చిన్నారులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ద్వారా వారిలో చదువుపై ఆసక్తిని పెంచవచ్చని తెలిపారు. పిల్లల విద్యాభివృద్ధికి భవిష్యత్తులో కూడా తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు..అలాగే అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల విద్యకు, ఆరోగ్యానికి, భవిష్యత్తు ఎదుగుదలకు ఎంతో కీలకమని, అంగన్వాడీ సిబ్బంది పిల్లలకు మంచి విద్యాబోధనతో పాటు మంచి అలవాట్లు నేర్పించాలని సూచించారు. పిల్లలను ప్రోత్సహిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన గ్రామ సర్పంచ్ దేవులపల్లి విజయకుమార్ వల్సా.సత్యం,జాడి. సత్యనారాయణ,దుర్గం లక్ష్మీకాంత్, అత్యాది.ఎల్లయ్య, మరియు అంగన్వాడీ టీచర్స్ దుర్గం భారతి, లక్ష్మి నర్సమ్మ సోలం, రాజ్య లక్ష్మి,,తోటపల్లి లక్ష్మి, శ్రీకాంత్, రాజేష్, నరేందర్ తదితరులు పాల్గొని చిన్నారులను ప్రోత్సహించారు. బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులకు పలకలు పంపిణీ చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.చిన్నారుల చిరునవ్వులే రేపటి సమాజానికి వెలుగులు అనే సందేశంతో ఈ కార్యక్రమం కొనసాగింది..

చైతన్య మండల సమాఖ్య కార్యాలయంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు..

- జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా కేక్ కటింగ్..
- వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు..

ఏటూరునాగారం, నవంబర్ 14:- (సూర్యోదయ వార్త. ప్రతినిధి)



భారత తొలి ప్రధానమంత్రి, పిల్లల పట్ల అపారమైన ప్రేమాభిమానాలు కలిగిన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏటూరునాగారం మండలంలోని చైతన్య మండల సమాఖ్య కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించి, కేక్ కట్ చేసి బాలల దినోత్సవ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు..మండల పార్టీ అధ్యక్షులు దేవులపల్లి విజయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సెర్ప్ -- దివ్యాంగుల సమ్మిళిత అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జవహర్‌లాల్ నెహ్రూ ఆశయాలను, బాలల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు. దేశ భవిష్యత్తు బాలల చేతుల్లోనే ఉందని, ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, సమాన అవకాశాలు కల్పించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని నాయకులు పేర్కొన్నారు..– అదేవిధంగా దివ్యాంగుల సమ్మిళిత అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, వారికి సమాజంలో సముచిత గౌరవం, సమాన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు..– ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్, ఆర్టిఏ మెంబెర్ వసంత శ్రీనివాస్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, మాజీ పిఏసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి సరికొప్పుల శ్రీనివాస్, రామన్న గూడెం సర్పంచ్ గద్దల నవీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ డొంగిరి మధుబాబు, మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సర్వ సాయితేజ, శివాలయం చైర్మన్ మాడుగురి ప్రసాద్, ఏటూరునాగారం 6వ వార్డు మెంబర్ ఉమ్మనేని రమేష్, ఎస్సీ సెల్ మండల అధికార ప్రతినిధి దాసరి కృష్ణ, సెర్ప్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు...

చలో హైదరాబాద్ -- డిసెంబర్ 9 విజయవంతం చేయాలి..

మంగపేట. ములుగు జిల్లా. నవంబర్ 14- (సూర్యోదయ వార్త.)



– ప్రతి గ్రామం నుంచి ఆదివాసీలు పెద్ద సంఖ్యలో హైదరాబాద్‌కు తరలిరావాలి -- పులిశె బాలకృష్ణమంగపేట మండలంలో తుడుం దెబ్బ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ డిసెంబర్ 9 కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌నుమండల కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం తుడుం దెబ్బ ములుగు జిల్లా అధ్యక్షులు నల్లె బోయిన లక్ష్మణ్ దొర ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు – ములుగు జిల్లా ఇన్‌చార్జి పులిశె బాలకృష్ణ మాట్లాడుతూ, ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం, ఏజెన్సీ ప్రాంతాల్లో చట్టాల అమలు కోసం డిసెంబర్ 9న నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమానికి ప్రతి గ్రామం నుంచి ఆదివాసీ ప్రజలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా క్రింది డిమాండ్ల సాధన కోసం ఉద్యమిస్తున్నామని తెలిపారు.ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల హక్కులకు సంబంధించిన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి.లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలనే డిమాండ్‌పై రాజ్యాంగబద్ధమైన పరిశీలన జరిపేందుకు రిటైర్డ్ జడ్జితో ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి.ఏజెన్సీ ప్రాంతాల్లో



1/70 చట్టం, పేసా చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలి.ఏజెన్సీ ప్రాంతాల్లోని 29 శాఖలకు సంబంధించిన జీవోలకు చట్టబద్ధత కల్పించాలి.ఆదివాసీ నిరుద్యోగులకు ఐటీడీఏ ఆధ్వర్యంలో ఏజెన్సీ ప్రాంత ఉద్యోగ అవకాశాలు కల్పించాలి.పోడు భూములకు సంబంధించిన పట్టాలు, ఆదివాసీల భూమి హక్కులను పరిరక్షించాలి.కావున ములుగు జిల్లాలోని ప్రతి మండలం, ప్రతి గ్రామం నుంచి ఆదివాసీ ప్రజలు ఐక్యంగా పాల్గొని డిసెంబర్ 9న హైదరాబాద్‌లో నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమానికి హాజరై తమ హక్కులు, సమస్యలు, డిమాండ్లను ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాలొగొన్నావారు తెలంగాణ రాష్ట్ర విద్యార్థి సంఘం ఏ ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కబ్బాక లక్ష్మణ్.మన్య సీమ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గొప్ప వీరయ్య. మండల మంగపేట మండల అధ్యక్షులు కోరేం మొగిలి.మండల కార్యదర్శి ఈసాల భాగ్యరాజు జిల్లా ఇన్చార్జి ఎట్టి సారయ్య తోలెం సుధాకర్. పూనెంనర్సయ్య గౌరవ అధ్యక్షులు ప్రశాంత్. ఏ ఎస్ యు జిల్లా ప్రధానకార్యదర్శి కొమరం రవి.గొప్ప చంద్రకాంత్ తుడుందెబ్బ గ్రామ అధ్యక్షులు సాంబయ్య. మన్నసీమ నాయకులు ఈసం యాదయ్య మన్యసీమ డోలి దెబ్బ మండల అధ్యక్షులు తాటి నాగరాజు వారి బృందం ఆదివాసిసేన మండల అధ్యక్షులు పోలె బోయిన ఆదినారాయణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

ఘనంగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు.

- ఏటూరునాగారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘన నివాళులు.
- నెహ్రూ సేవలను స్మరించుకున్న కాంగ్రెస్ నాయకులు.

ఏటూరునాగారం, నవంబర్ 14:(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)



భారతదేశ తొలి ప్రధానమంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, ఆధునిక భారతదేశ నిర్మాణానికి పునాదులు వేసిన మహానేత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను ఏటూరునాగారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు..మంత్రి దనసరి అనసూయ సీతక్క , ములుగు జిల్లా డీసీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవులపల్లి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన నెహ్రూ, స్వతంత్ర భారతదేశ తొలి ప్రధానమంత్రిగా దేశ అభివృద్ధికి బలమైన పునాదులు వేశారని కొనియాడారు. విద్య, విజ్ఞాన శాస్త్రం, పారిశ్రామిక రంగం, వ్యవసాయం, సాంకేతికత వంటి అనేక రంగాల అభివృద్ధికి ఆయన విశేష కృషి చేశారని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య విలువలు, లౌకికవాదం, జాతీయ సమైక్యత పట్ల ఆయన చూపిన నిబద్ధత ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు..ముఖ్యంగా చిన్నారులంటే నెహ్రూకు ఎంతో ప్రేమ ఉండేదని, అందుకే ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. పిల్లలే దేశ భవిష్యత్తు అని నమ్మిన ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ విద్యకు ప్రాధాన్యతనిస్తూ, సమానత్వం, సామాజిక న్యాయం,



దేశాభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.నెహ్రూ ఆశయాలు, ఆలోచనలు నేటి యువతకు మార్గదర్శకమని, ఆయన చూపిన ప్రగతిశీల మార్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజాసేవలో ముందుకు సాగాలని నాయకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు, చైర్మన్లు, డైరెక్టర్లు, సర్పంచులు, ఉపసర్పంచులు, యువజన నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు ఘనంగా నివాళులర్పించారు..

కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

వికె. ఓసి కార్మికుల ధర్నాకు బీజేపీ జిల్లా నాయకుడు సోప్పరి క్రాంతి ముదిరాజ్ మద్దతు

కొత్తగూడెం, నవంబర్ 14 (సూర్యోదయ వార్త)

వికె. ఓసి కాంట్రాక్టు కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిర్వహిస్తున్న ధర్నాకు బీజేపీ జిల్లా నాయకుడు సోప్పరి క్రాంతి ముదిరాజ్ మద్దతు తెలిపారు. ధర్నా శిబిరాన్ని సందర్శించి కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శోదా కంపెనీ యాజమాన్యం కార్మికులకు చెల్లించాల్సిన 20 శాతం బోనస్‌ను వెంటనే చెల్లించాలని, కనీస వేతనాలు అమలు చేయడంతో పాటు పని ప్రదేశాల్లో తగిన భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను యాజమాన్యం తక్షణమే పరిష్కరించాలని కోరారు. బోనస్ చెల్లింపులో జాప్యం జరిగితే ఈటల రాజేందర్ దృష్టికి సమస్యను తీసుకెళ్తామని తెలిపారు. కార్మికులకు న్యాయం జరిగే వరకు వారి పక్షాన నిలబడి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని స్పష్టం చేశారు.





అతను నా లక్కీ చార్మ్: మృణాల్

బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ తన కెరీర్‌లో ప్రత్యేక పాత్ర పోషించారని నటి మృణాల్ ఠాకూర్ వెల్లడించారు. ప్రస్తుతం నటిగా తాను ఈ స్థాయికి చేరుకోవడానికి ఆయన కూడా ఒక కారణమని చెబుతూ భావోద్వేగానికి గురయ్యారు. రణ్‌వీర్‌ను తన లక్కీ చార్మ్‌గా అభివర్ణించారు. కెరీర్ ఆరంభంలో రణ్‌వీర్ సింగ్‌తో కలిసి ఓ హెయిర్ బ్రాండ్ వాణిజ్య ప్రకటనలో నటించిన విషయాన్ని మృణాల్ గుర్తుచేసుకున్నారు. ఆ యాడ్ ద్వారా తనకు మంచి గుర్తింపు లభించిందని, అనంతరం సినీ నిర్మాతలు తనను గుర్తించి అవకాశాలు ఇవ్వడం మొదలుపెట్టారని తెలిపారు. రణ్‌వీర్ వ్యక్తిత్వం, పని పట్ల ఆయన చూపించే అంకితభావాన్ని మృణాల్ ప్రశంసించారు. ఎప్పుడూ సానుకూల దృక్పథంతో ఉండే ఆయన.. ప్రతి పాత్ర కోసం ఎంతో కష్టపడతారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆయన సాధిస్తున్న విజయాల వెనుక కఠోర శ్రమ, పట్టుదల ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ఇటీవల విడుదలైన 'ధురంధర్ 2'లో రణ్‌వీర్ నటన తనను ఎంతగానో ఆకట్టుకుందని మృణాల్ అన్నారు. సినిమా చూస్తున్నంతసేపు రణ్‌వీర్ కనిపించలేదని, కేవలం హమ్జా పాత్ర మాత్రమే కనిపించిందని కొనియాడారు. ఆ పాత్రలో పూర్తిగా లీనమై నటించి తన అద్భుతమైన నటనా ప్రతిభను మరోసారి నిరూపించుకున్నారని ప్రశంసించారు.

సీనియర్ నటుడు గిరిబాబు కన్నుమూత



తెలుగు సినీ పరిశ్రమలో విషాదం నెలకొంది. సీనియర్ నటుడు గిరిబాబు (80) కన్నుమూశారు. కొంతకాలంగా వయోభారంతో పాటు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్తతో సినీ ప్రముఖులు, అభిమానులు దిగ్భ్రాంతికి గురయ్యారు. 1943 జూన్ 8న ప్రకాశం జిల్లాలో జన్మించిన గిరిబాబు.. సినిమాలపై ఆసక్తితో చిత్ర పరిశ్రమలోకి ప్రవేశించారు. 1973లో విడుదలైన 'జగమే మాయ' చిత్రంతో ప్రతినాయకుడిగా తన సినీ ప్రయాణాన్ని ప్రారంభించారు. విలక్షణమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ అంచెలంచెలుగా గుర్తింపు సంపాదించారు. నటుడిగానే కాకుండా దర్శకుడిగా, నిర్మాతగా కూడా గిరిబాబు తన ప్రతిభను చాటుకున్నారు. సుమారు ఐదు దశాబ్దాల సినీ ప్రస్థానంలో 600కు పైగా చిత్రాల్లో నటించారు. ప్రతినాయకుడిగా భయపెట్టిన ఆయన.. హాస్యనటుడిగా నవ్వులు పంచారు. తండ్రి, తాత పాత్రల్లోనూ తనదైన నటనతో ప్రేక్షకులకు చేరువయ్యారు. దశాబ్దాల పాటు తెలుగు చిత్రసీమలో విభిన్న పాత్రలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న గిరిబాబు మరణం టాలీవుడ్‌కు తీరని లోటు. ఆయన మృతికి పలువురు సినీ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తూ నివాళులర్పిస్తున్నారు.

స్టైలిష్ లుక్‌లో అవ్నీత్ కౌర్



బుల్లితెర నటీమణులు కూడా వెండితెర హీరోయిన్లకు ఏమాత్రం తీసిపోరని నిరూపిస్తున్న వారిలో అవ్నీత్ కౌర్ ఒకరు. తాజాగా ఆమె పంచుకున్న ఫొటోలు సోషల్ మీడియాలో ఆకట్టుకుంటున్నాయి. నలుపు, వెండి రంగుల చారలతో కూడిన స్ట్రాప్‌లెస్ టాప్, ఫ్రిల్స్‌తో కూడిన బ్లాక్ మినీ స్కర్ట్‌లో అవ్నీత్ మెరిశారు. సిల్వర్ ప్లీట్స్, చైన్ బెల్ట్, స్టార్ డిజైన్‌తో కూడిన హీల్స్ ఆమె లుక్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బ్లూ నెయిల్స్, లైట్ మేకప్, వదులుగా వదిలిన ఉంగరాల జుట్టుతో స్టైలిష్‌గా కనిపించారు. ప్రస్తుతం టీవీ సీరియళ్లకు దూరంగా ఉంటున్న అవ్నీత్.. సినిమాలు, వెబ్ సిరీస్‌లపై దృష్టి పెట్టారు. త్వరలో విడుదల కానున్న 'గన్‌మాస్టర్ జీ9' చిత్రంలో ఆమె భాగమయ్యారు.

షెడ్యూల్డు ఏరియాలోని అన్ని శాఖల్లో నియామకాలు,

- పదోన్నతులు ఆదివాసీలతో మాత్రమే భర్తీ చేయాలి.
- తెలంగాణ ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ టీ ఎస్ ఏ టీ ఎఫ్ డిమాండ్..

వెంకటాపురం. నూగూరు. నవంబర్. 14- (సూర్యోదయవార్త.)

ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ఏ హెచ్ ఎస్ (జి) చిరుతపల్లి 1 ఆశ్రమ పాఠశాలలో జిల్లా ప్రధానకార్యదర్శి బొగ్గుల లక్ష్మయ్య అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ - టీఎస్ ఏటీఎఫ్ ములుగు జిల్లా స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మోకాళ్ల శ్రీనివాసరావు, కబ్బాకుల రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఏజన్సీ ప్రాంతంలోని వివిధ శాఖల్లో నియామకాలు, పదోన్నతుల్లో స్థానిక ఆదివాసులతో భర్తీ చేసేలా ప్రత్యామ్నాయ జీ ఓ , చట్టం అమలు చేసి ఆదివాసీలకు న్యాయం చేయాలని అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జీ ఓ నెంబరు 3 కి ప్రత్యామ్నాయ జీ ఓ తీసుకురావడానికి ఆలోచన చేస్తుంటే తెలంగాణ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సమంజసం కాదని అన్నారు. తలంగాణలోని ఆదివాసీ ఉపాధ్యాయులు చైతన్యం అయి గిరిజనేతర సంఘాలను విడనాడి టీఎస్ ఏ టీ ఎఫ్ సంఘంలో చేరి ఆదివాసుల హక్కుల సాధనలో భాగంగా కావాలని పిలుపునిచ్చారు.





– అనంతరం ములుగు జిల్లా కమిటీ ఎన్నిక చేయడం జరిగింది..

ములుగు జిల్లా అధ్యక్షులు: కొట్టెం వెంకటేశ్వర్లు.ప్రధాన కార్యదర్శి:లి బొగ్గుల లక్ష్మయ్య.కోశాధికారి: కట్టం రాంమూర్తి.కార్యదర్శి: సిద్దబోయి స్వామి.– మంగపేట మండలం..– అధ్యక్షులు: నాలి రాంబాబు.ప్రధాన కార్యదర్శి:. వజ్జా విష్ణు.– ఎటూరునాగరం మండలం:. అధ్యక్షులు: వట్టం రాంబాబు.ప్రధాన కార్యదర్శి :. చాట్ల నారాయణ.గోవిందరావుపేట మండలం.అధ్యక్షులు: నాలి లింగేశ్వరారావు ప్రధాన కార్యదర్శి: కొట్టెం మంజుల.కన్నాయిగూడెం మండలం.అధ్యక్షులు:.ఈసం రమేష్.ప్రధాన కార్యదర్శి:లి నల్లెబోయిన రామారావు.వాజేడు మండలంఅధ్యక్షులు: పూనెం రమేష్.ఈ కార క్రమంలో టీ ఎస్ ఏ టీ ఎఫ్ రాష్ట్ర నాయకులు పీర్ల కృష్ణబాబు, సపక నాగరాజు, కుర్సం అంజయ్య, చందా రఘుపతి, కోరం సంతోష్ కుమార్, కోరగట్ల రాజేశ్వరరావు, కొటెం వెంకటేశ్వర్లు, జెజ్జర నాగేశ్వరరావు, ములుగు జిల్లా నాయకులు పాయం నాగేశ్వరరావు, ఎట్టి బాబురావు, భద్రాద్రి జిల్లా అధ్యక్షులు ఊకె కృష్ణ, భద్రాద్రి జిల్లా కోశాధికారి పూనెం బాలరాజు, మహబూబాబాద్ జిల్లా సంయుక్త కార్యదర్శి కుంజ లక్ష్మినారాయణ, వివిధ మండల నాయకులు కారం రాంబాబు, కట్టం రాంమూర్తి కుచ్చింటి ఇందిరా దేవి, పూనెం రమేష్, వట్టం రాంబాబు, చాట్ల నారాయణ, నాలి లింగేశ్వరరావు, మహిళా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..

బాలలే భావి భారత పౌరులు.. ప్రతి చిన్నారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలి

బాలల దినోత్సవం సందర్భంగా సర్పంచ్ లావుడ్య పూర్ణ

కొత్తగూడెం, నవంబర్ 14 (సూర్యోదయ వార్త)

నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, ప్రతి చిన్నారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని సర్పంచ్ లావుడ్య పూర్ణ అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలోని చిన్నారులకు ఆయన హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం, పోషకాహారం, సమాన అవకాశాలు కల్పించాలని అన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని కష్టపడి చదవాలని, తల్లిదండ్రులు, గురువులను గౌరవిస్తూ క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ పాల్గొని అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. బాల కార్మిక వ్యవస్థ, బాల్యవివాహాలను అరికట్టాలని, బాలల హక్కులపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.



బాలికల విద్యకు ప్రాధాన్యతనిస్తూ వారికి సమాన అవకాశాలు కల్పించడంతోపాటు భద్రతకు అందరూ బాధ్యత వహించాలని కోరారు. గ్రామంలో పేదరికం కారణంగా ఏ ఒక్క చిన్నారి కూడా చదువుకు దూరం కాకూడదని అన్నారు. గ్రామపంచాయతీ పరిధిలోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి, చిన్నారులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని సర్పంచ్ లావుడ్య పూర్ణ హామీ ఇచ్చారు. ప్రతి చిన్నారి కలలను సాకారం చేసుకునేలా కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.